ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -334 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 9 మార్చి 2025




# ఆడబిడ్డల జోలికి వస్తే
# అదే ఆఖరు రోజు

## మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు

- మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి
- మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్
- మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి
- పోలీస్ 'శక్తి' యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు

2లో




# పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం



- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ

తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు.అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు.మిగతాది 2లో...

# రంగన్న మృతదేహానికి ముగిసిన రీపోస్టుమార్టం

- వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షి రంగన్న
- కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి
- తొలుత ఓసారి పోస్టుమార్టం... ఏమీ తేలని వైనం
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు
- రంగన్న భార్య కోరిక మేరకు మరోసారి పోస్టుమార్టం
- కీలక అవయవాలు సేకరించిన ఫోరెన్సిక్ నిపుణులు



# మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం



- చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు
- ప్రపంచ భాషలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు
- ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్

న్యూఢిల్లీ,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):
శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని ఐటీశ్శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మిగతాది 2లో...

# వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎస్ఆర్ఎస్‌పి కాలువల పడ్డ కారు
- ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి
- బతికి బయటపడ్డ భార్య



3లో

# టెన్త్ విద్యార్థులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం




అమరావతి,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):
ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 6.49 లక్షలమంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకోసం 3,450 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు ఇంటి నుంచి పరీక్ష కేంద్రానికి, అక్కడి నుంచి తిరిగి ఇంటికి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చుంటూ ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు.

# స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు

- 15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం
- ఇందిరాశక్తి సభలో సిఎం రేవంత్ ప్రకటన



హైదరాబాద్,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. 15యేళ్ల నుంచి 65 యేళ్లలోపు మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలన్నారు. తెలంగాణ మహిళల అర్థికాభివృద్దే..రాష్ట్ర ఆర్థికాభివృద్ధి..ఇప్పటికే మహిళా సంఘాల్లో 65లక్షల మంది సభులున్నారు..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమిా చాలా ఈజీ అన్నారు. మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతి జిల్లా కేంద్రానికి ఇందిరా మహిళశక్తి భవనాన్ని మిగతాది 2లో...

# వైసీపీ 'యువతపోరు'

- పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి
- కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్న వైసీపీ నేతలు
- ఈ నెల 12న 'యువత పోరు' పేరిట ధర్నా కార్యక్రమం
- కూటమి మోసాలను ఎండగడతామన్న వైవీ సుబ్బారెడ్డి




2లో

# ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు




### మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి
### మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
### మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు
### మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి
### పోలీస్ 'శక్తి' యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ఒంగోలు,మార్కాపురం,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుప్రకాశం జిల్లా మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సంపాదించకపోతే పురుషులు చులకనగా చూస్తారని అన్నారు. ఈ ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేస్తామని చెప్పారు. ఆడబిడ్డలు సంపాదించేందుకే డ్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించామని వెల్లడించారు. ఇక, తాను రాజకీయాల్లో ఉండడం వల్ల డబ్బు సంపాదించలేకపోయానని... తన అర్ధాంగి భువనేశ్వరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇంట్లో నాకు కూడా డబ్బులిచ్చే స్థాయికి భువనేశ్వరి ఎదిగారు అని చంద్రబాబు గర్వంగా చెప్పారు.

మార్కాపురం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ రూపొందించిన 'శక్తి' యాప్ ను ఆవిష్కరించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేలా చేనేత రథాన్ని ప్రారంభించారు. ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని కూడా చంద్రబాబు ప్రారంభించారు.

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామంటూ హామీ ఇచ్చి అధికారం చేపట్టాక మాటమార్చారంటూ సీఎం చంద్రబాబుపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు రాష్ట్రవ్యాప్తంగా



ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పి ఇప్పుడు జిల్లా పరిధిలోనే ఉచితమని కొర్రీలు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆంక్షలు పెడుతున్నారంటూ మండిపడుతున్నారు. వైసీపీ విమర్శలపై తాజాగా టీడీపీ నేతలు స్పందించారు. మొదటి నుంచి జిల్లా పరిధిలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామనే తమ నాయకుడు హామీ ఇచ్చారని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోతో వైసీపీ నేతలకు కౌంటర్ ఇచ్చారు.'జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణించవచ్చని టీడీపీ చీఫ్ చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో స్పష్టమైన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీని అమలు చేస్తోంది. ఈ హామీతో మహిళలకు మేలు జరగడం ఓర్వలేని జగన్ ఉచిత బస్సు ప్రయాణంపై విషం కక్కుతున్నాడు" అంటూ టీడీపీ నేతలు మండిపడ్డారు. కాగా, ఈ విషయాన్ని వైసీపీ నేత శాసనమండలిలో లేవనెత్తగా మంత్రి గుమ్మడి సుధారాణి జవాబిస్తూ.. 'ఉచిత బస్సు పథకం కింద జిల్లాల్లో మహిళలు ప్రయాణం చేయవచ్చు, ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వస్తే మాత్రం టికెట్ తీసుకోవాలి' అని తెలిపారు.

## మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం

**(మొదటి పేజి తరువాయి)**

పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మైయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు.హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు.

## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న కొన్నిరోజుల కిందట మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, పోలీసు దెబ్బల వల్లే రంగన్న మరణించాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రంగన్న భార్య కూడా భర్త మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో నేడు ఆయన మృతదేహానికి రీపోస్టుమార్టం చేశారు. పులివెందులలో రంగన్న మృతదేహానికి 4 గంటల పాటు రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణులు రంగన్న మృతదేహం నుంచి పలు అవయవాలు సేకరించారు. ఆ అవయవాలను భద్రపరిచి పరీక్షల కోసం తరలించారు. సిట్ , రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో వైద్యులు ఈ రీ పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహించారు. వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షి కావడంతో రంగన్న మృతి చెందగానే తొలుత ఓసారి పోస్టుమార్టం నిర్వహించారు. అందులో ఏమీ తేలలేదు. కానీ, ప్రభుత్వ పెద్దలు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో రీ పోస్టుమార్టం చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.

## వైసీపీ 'యువతపోరు'

అమరావతి,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్)::యువత పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది అని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. వారికి ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయటం లేదు.. అందుకే 12న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించాం.. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతిని ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేస్తాం.. పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని జగన్ 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు.. ఐదు కాలేజీలను ఆల్రెడీ ప్రారంభించారు.. వీటన్నిటినీ చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తున్నారు అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇక, పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఎంపీ సుబ్బారెడ్డి అన్నారు. మూడు త్రైమాసికాల నుంచి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను చంద్రబాబు ప్రభుత్వం వేధిస్తుందన్నారు.. ప్రభుత్వం స్పందించి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3 వేలు ఇస్తామంటూ యువతను మోసం చేశారు.. చంద్రబాబు వైఖరితో ఇవన్నీ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఏర్పడిందని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

**(మొదటి పేజి తరువాయి)** గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు.ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

## స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు

**(మొదటి పేజి తరువాయి)**

మంజూరు చేశామన్నారు. 1000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా సోలార్ ప్లాంట్లను మహిళలకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి సభ్యులతో ముచ్చటించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వ్యాపారం ఎలా సాగుతుందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ. 15000 వరకు వ్యాపారం జరుగుతుందని ఆర్థికంగా నిల తొక్కుకోగలుగు తున్నామని సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా లడ్డూ టేస్ట్ చూశారు రేవంత్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు రేవంత్ రెడ్డి. సభలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి అన్నారు. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లు చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 115 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. 31 జిల్లాల్లో మహిళా పెట్రోల్ బంక్ లకోసం ఒప్పందం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదబీమా, రుణబీమా కల్పించామన్నారు. పది లక్షల ప్రమాద బీమా , రెండు లక్షల వరకు లోన్ బీమా ఇస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మహిళలకోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంటే.. కొంతమంది ఓర్వలేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.

## మహిళా రక్షణలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

అమరావతి,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు చేశారు. మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారంవిజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. టు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా



రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ ... కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్ట్రాక్ చట్టాలు. ఉన్నా... ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. డిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ÷ర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ.15 వందల ఆర్థిక సహాయం, సున్నా వడ్డీకే రుణాలు, తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15 వేలు లాంటి పథకాలు ఇస్తామని.. మహిళలకు టోకరా పెట్టారు తప్పిస్తే ఉద్ధరించింది శూన్యమని వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు

# ఘనంగా మహిళాదినోత్సవం

**ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్చి 08 ప్రజా రిపబ్లిక్ న్యూస్:-**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని దన్నూర్ బి ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలులు ఆర్.సవిత , వై.స్వప్న , బి.సారికలకు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ కనులు తెరిచిన క్షణం నుంచి బందం కోసం , బాధ్యత కోసం, కుటుంబం కోసం,అందరినీ కనుపాపలా తలిచి,ఆత్మీయత పంచి తనవారికోసం అహర్నిశలు కష్టపడేదే అమ్మ అన్నారు.అన్ని కష్టాలను సహించి వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందనవనం చేసే స్త్రీమూర్తికి పాదాభివందనాలు అన్నారు.కొవ్వొత్తిలా కరుగుతూ తనవారి కోసం జీవితాన్ని అర్పించి వెలుగులు నింపే మాతృ మూర్తులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని లే అవుట్ క్రమబద్ధీకరణ,

## జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

**అదిలాబాద్మార్చి 08(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



అనుమతి లేని లే అవుట్ క్రమబద్ధీకరణ LRSదరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్ (సహాయ కేంద్రాన్ని ) ఏర్పాటు చేసి దరఖాస్తుదారులకు సహాయం చేసే దిశగా LRS దరఖాస్తుల సందేహాల నివృత్తి కి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలిపారు.ఈ సందర్భంగా LRSలే అవుట్ క్రమబద్ధీకరణ పై ఏమైన సందేహాలు ఉంటే కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్ : 8309959444 కృష్ణ చైతన్య, మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఈ నెల మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించే వారికి 25 శాతం రిబేట్ వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి తెలిపారు,

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నకంది మౌనా శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మార్చి 8 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ప్రస్తుత ఆధునిక యుగంలో ఈ రంగం ఆ రంగం అని కాకుండా మహిళలు అన్నిరంగాలలో రాణించాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రామిక భవన్ , ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో కుమ్రం భీం కాలనీలో నిర్వహించిన వేర్వేరు కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువా,పుష్ప గుచ్ఛంతో సత్కరించారు.ఈసందర్భంగా కంది మౌనా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సృష్టి కి మూలం స్త్రీ అన్నారు.మనం పూజించే దేవుడు కూడా ఒక అమ్మకు కొడుకే అన్నారు.ముందుగా తల్లిగా మనం మన




కుటుంబాన్ని మంచిగా తీర్చి దిద్దుకోవాలన్నారు. వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి , తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ , అంతరిక్ష యానం చేసిన తొలి భారత వ్యోమగామి కల్పన చావ్లా లాంటి మహిళల స్పూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మనం ఎదగాలంటే ముందుగా చదవుండాలన్నారు. మన పిల్లలను బాగా చదివించాలన్నారు. ప్రతీ రంగంలో ముందుకు సాగాలన్నారు.స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తుండడం హర్షనీయమన్నారు. సమానత్వం కోసం పోరాటం ఇంకా సాగాలన్నారు.మన శక్తి ని మనం నమ్ముకుంటే ఏ శక్తి మనల్నీ ముందుకు సాగకుండా ఆపలేదని స్పష్టం చేసారు. అందరికి మరోసారి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతున్నానన్నారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో భారత జాతీయ మహిళా సమైక్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముడుపు నళిని రెడ్డి, భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి అమీనా ఖాన్, భారత జాతీయ మహిళా సమైక్య సీనియర్ నాయకురాలు కాస్తాల లక్ష్మి, శ్రీలేఖ ,గైదానే లత,దేశెట్టి ప్రభావతి,సోనియా మంథని,నేరెళ్ల లక్ష్మి, ఖయ్యూం ఆదివాసీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 08 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

పి ఆర్ టి యు టి ఎస్ అదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పి ఆర్ టి యు టి ఎస్ భవనం ఆదిలాబాద్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి ప్రణీత మేడం గారు హాజరవడం జరిగింది. మేడంగారు మాట్లాడుతూ విద్యాలయంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారిందని, వారి సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఆడపిల్ల చక్కగా చదువుకునే విధంగా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని కొనీయాడారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని గత రెండు రోజులుగా



నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. డి ఇ ఓ మేడం గారిని మరియు ఈ మధ్యకాలంలో రిటైర్డ్ అయినటువంటి ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి నరసింహస్వామి



జిల్లా గౌరవ అధ్యక్షులు డి గోవర్ధన్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జ్యోత్స్న , జయశ్రీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమారాణి, మంజూష, రాష్ట్ర కార్యదర్శి సునీత జిల్లా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, జిల్లా కార్యదర్శి అరుణ, వివిధ మండల బాధ్యులు సరిత, కవిత, వాణి, అరుణ, సంధ్యారాణి, సువర్ణ మహిళా ఉపాధ్యాయులను పాల్గొన్నారు.

# ప్రమాదంలో వ్యక్తి మృతి

## నుజ్జు నుజ్జు గా డెడ్ బాడీ

**శంషాబాద్ జాతీయ రహదారి పై మదన పల్లి వద్ద ఘటన -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**తెలంగాణ బ్యూరో మార్చి 08. (రిపబ్లిక్ న్యూస్):-**

ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా డెడ్ బాడీ నుజ్జునుజుగా మారింది. వివరాల్లోకెళ్తే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రమాదంలో మృతి చెందారని సమాచారం అందడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని పోలీసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం జరిగిందని ఓ వ్యక్తి సమాచారం ఇవ్వడంతో ఎస్ హెచ్ ఓ శంషాబాద్ సూచనల మేరకు విజయ్ శంకర్ ఎస్ పి ఓ పాటు పెట్రోల్ మొబైల్ తో పాటు -%×% ఏరియా లో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా సుమారు రాత్రి 00:54 గంటలకు, మదనపల్లి గ్రామ పరిధి లో, ఎన్



ఎచ్ -44 రోడ్డు పై శంషాబాద్ నుండి షాదనగర్ వైపు వెళ్ళే దారిలో ఒక మగ వ్యక్తి ఆక్సిడెంట్ అయి చనిపోయి ఉన్నాడు అని డైల్ 100 ఫోన్ కాల్ రాగా, , విజయ్ శంకర్ ఎస్ పి ఓ ట్రాఫిక్ హైవే పెట్రోల్ మొబైల్ 2 సహాయంతో హనుమాన్ టెంపుల్ దగ్గర మదనపల్లి గ్రామ పరిధి లో, ఎన్ ఎచ్ -44 రోడ్డు పై శంషాబాద్ నుండి షాదనగర్ వైపు వెళ్ళే దారిలో ఒక మగ వ్యక్తి చనిపోయి వున్నాడు, అట్టి వ్యక్తి వయస్సు 35. అతనిని ఏదో గుర్తు తెలియని వాహనం యొక్క డ్రైవరు తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ అట్టి గుర్తుతెలియని వ్యక్తి కి టక్కర్ ఇవ్వగా, అట్టి గుర్తు తెలియని అక్కడికే చనిపోయాడని , అట్టి చనిపోయిన వ్యక్తి పై పెద్ద పెద్ద వాహనాలు వెళ్లడంతో అతనిని గుర్తు పట్టా రాకుండా మోహం మొత్తం పగిలిపోయి వున్నదని . పిర్యాదిదారుడు అట్టి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తమ్ ఉస్మానియా జనరల్ ఆస్పత్రి మార్చురీకి తరలించి, తగు చర్య నిమిత్తం పి యస్ కు వచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# విజయవంతమైన లోక్ ఆదాలత్






NATIONAL LOK ADALATH ON 15.12.2024 to 08.03.2025

MLSC,BOATH.

Compromise Cases

| | | |
|---|---|---|
| 01. CC | = | 22 |
| 02. OS | = | 01 |
| 03. MC | = | 01 |
| 04. D.V.C | = | 01 |
| Total | – | 25 |
| 05. EXcise | = | 15 |
| 06. CC (Admn ) | = | 31 |
| 07. STC. | = | 299 |
| Total cases | – | 370 |

Bank cases

| | | | |
|---|---|---|---|
| 01. SBI Boath | (04) | -- | 5,77,000=00 |

**ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్చి 08 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో సుమారు 370 కేసులు పరిష్కరించినట్టు బోథ్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక మేడం గారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల నుండి పరిష్కారం కానీ కేసులను ఒక్క రోజులోనే రాజీ మార్గం ద్వారా పరిష్కారం చెయ్యడం కారణంగా కక్షిదారుల సమయం డబ్బు ఆధా అవుతుందని సిసి కేసులలో 22 ఓఎస్ 1 ఎంసి 1 డివిసి 1ఎక్సజ్ 15 సిసి అడ్మిషన్ 31 ఎస్టిసి 299 మొత్తం 370 బ్యాంకు ఆదాలత్ లో బోథ్ ఎస్బిఐ బ్యాంకు వారి ద్వారా 4 కేసులలో 577000 రూపాయలు రికవరీ ఐనట్టు తెలిపారు ఈకార్యక్రమంలో పిపి శ్రీధర్ ఏజిపి పంద్రం శంకర్ బార్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే అంగద్ కేంద్రే సుభాష్ మోహన్ రావ్ రూపేందర్ సింగ్ హరీష్ విజయ్ జమీర్ దమ్మాపాల్ పోలీసు,బ్యాంకు అధికారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

# ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవం






**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మార్చి 08 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనిసీఐ భీమేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంపురస్కరించుకొని ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానికపోలీస్ స్టేషన్లో కేక్ కట్ చేసి మహిళ పోలీసులనుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఓ మహిళ ఉన్నతస్థాయిలో ఉంటే కుటుంబానికి, సమాజానికి ఎంతోఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాతో అసంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట

మహానంది, మార్చి 8
( రిపబ్లిక్ న్యూస్)





డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలంలోని బుక్కాపురం, శ్రీ నగరం, ఎంసి ఫారం గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. ఓపెన్ డ్రింకింగ్ కార్యక్రమంలో భాగంగా, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై నిఘా ఉంచామన్నారు.

# వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఎస్ఆర్ఎస్పి కాలువల పడ్డ కారు

## ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి

## బతికి బయటపడ్డ భార్య



వరంగల్,అమరావతి,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్): జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్ని తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

# బంగారం స్మగ్లింగ్ కేసు..

## సినీ నటి రన్యారావుకు డీఆర్ఐ కస్టడీ






మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):

దుబాయ్ నుంచి బంగారు బిస్కెట్లు తీసుకొస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన సినీ నటి రన్యారావు (34)ను డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్) కస్టడీకి అప్పగిస్తూ కోర్టు నిన్న ఆదేశాలు జారీచేసింది. రన్యారావు నుంచి డీఆర్ఐ అధికారులు ఇప్పటి వరకు 14.2 కేజీల బంగారు బిస్కెట్లు, రూ. 2.06 కోట్ల విలువైన వజ్రాలు, రూ. 2.67 కోట్ల విలువైన నగదును స్వాధీనం చేసుకున్నారు.

రన్యారావు గత ఆరు నెలల్లో 27 సార్లు దుబాయ్ వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. అలాగే, సౌదీ అరేబియా, అమెరికా, పశ్చిమాసియా, ఐరోపా దేశాలకు కూడా ప్రయాణించినట్టు తేలింది. అంతేకాదు, రన్యారావుకు సంఘ విద్రోహ శక్తులతోనూ సంబంధాలు ఉన్నట్టు గుర్తించిన అధికారులు ఆ కోణంలోనూ ఆమెను ప్రశ్నిస్తున్నారు. కాగా, బెయిలు కోసం ప్రత్యేక న్యాయస్థానంలో ఆమె పెట్టుకున్న పిటిషన్ను న్యాయమూర్తి కొట్టివేశారు. కాగా, కర్ణాటక డీజీపీ డాక్టర్ కె.రామచంద్రరావు నటి రన్యారావుకు సవతి తండ్రి. రన్యాకు నాలుగు నెలల క్రితమే వివాహం జరిగింది. పెళ్లయ్యాక భర్తతో కలిసి ఉంటోందని, వారు ఏం చేస్తున్నారన్న విషయం తనకు తెలియదని ఇటీవల ఆయన చెప్పారు.

# కర్నూలు నుండి విజయవాడకు వెళ్ళు రైలును పునరుద్ధరించాలి.

## ఏఐటీయూసీ,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్,డిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ముందు ఆందోళన.







కర్నూలు ప్రతినిధి మార్చి 08(రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు కరోనా సమయంలో రద్దు చేసిన కర్నూలు నుండి విజయవాడకు వెళ్లే రైలు తక్షణమే పునరుద్ధరించాలని ఏఐటీయూసీ ఇలా కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, డిహెచ్ పిఎస్ నగర కార్యదర్శి కుమార్ రాజ లు డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్,డిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ముఖ ద్వారం వద్ద ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన ఆందోళన నిర్వహించారు.
ఈ ఆందోళనను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాత రాజధాని కర్నూలు నగరం నుంచి కొత్త రాజధాని విజయవాడకు గతంలో మచిలీపట్నం ఎక్స్ప్రెస్ ఉండేదని, కరోనా సమయంలో భౌతిక దూరాన్ని పాటించాలనే నిబంధను పరిగణలోకి తీసుకుంటూ, అనేక రైలను రద్దు చేయడం జరిగిందని అన్నారు. గతంలో విజయవాడకు కర్నూలు జిల్లా ప్రజలు ఏ ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేసి, సునయాసంగా చేరుకునే వారిని అన్నారు. కర్నూలు జిల్లా ప్రజలకు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఏ సమస్య వచ్చినా, హైకోర్టు, సచివాలయం, ఇతర అంశాలు, పనులపై రాజధానికి వెళ్లాలంటే డోన్,నంద్యాల ప్రాంతాలకు వెళ్లి, విజయవాడకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీంతో ప్రజలు, వృద్ధులు, వికలాంగులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డోన్, నంద్యాల ప్రాంతాలకు రైలు ప్రయాణ సౌకర్యార్థం వెళ్తే, అక్కడ జనరల్ బోగీలలో కూర్చునేందుకు సీట్లు కూడా లేని పరిస్థితి ఏర్పడిందని, విజయవాడకు వెళ్లే ప్రతి రైలుకు అదనంగా జనరల్ బోగీలను కేటాయించాలని అన్నారు. కావున తక్షణమే రైల్వే అధికారులు, ఎంపీ స్పందించి, కర్నూలు నుంచి విజయవాడకు రైలు పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, నాయకులు చింటు, భరత్, మహమ్మద్,ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నాయకులు అఖిల్, కళాకార్,చంటి, రంగన్న,ఏఐటీయూసీ నగర డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు నల్లన్న,కృష్ణ,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. ఎస్ .సి పబ్లిక్ పరీక్షలు విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం.

## (కె.సుధారాణి)డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజరుఏ.పి.పి.టి.డి. కర్నూలు




**కర్నూలు ప్రతినిధి మార్చి 08 (రిపబ్లిక్ న్యూస్):** 17.03.2025 నుండి తేది:31.03.2025 వరకు జరుగు యస్.యస్.సి. పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థులు, తమ వద్ద బస్సు పాసు లేనప్పటికీ, తమ ఒరిజినల్ హాల్ టిక్కెట్లు సర్వీసు కండక్టరు చూపి, అన్నిపల్లెవెలుగు (ఆర్డినరీ), అల్ట్రా పల్లెవెలుగు (ఆర్డినరీ) బస్సులలో తమ నివాస స్థానం నుండి పరీక్షాకేంద్రం వరకు మరియు పరీక్షా కేంద్రం నుండి తిరిగి తమ నివాస స్థానానికి ఉచితంగా ప్రయాణించవచ్చును..ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం తేది: 17.03.2025 నుండి తేది: 31.03.2025 వరకు కేవలం పరీక్షా దినములలో, పరీక్షా సమయాలలో మాత్రమే అనుమతించబడును.ఒకవేళ ప్రభుత్వం తేది:17.03.2025 నుండి తేది: 31.03.2025 వరకు, ఏరోజునైనా సెలవుగా ప్రకటించినా, ఆ రోజుల్లో పరీక్ష ఉంటే, ఈ ఉచిత ప్రయాణం అనుమతించబడును.తేది:17.03.2025 నుండి తేది: 31.03.2025 వరకు జరుగు యస్.యస్.సి. పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగము (APSRTC), కల్పిస్తున్న ఈ ఉచిత ప్రయాణ సమాచారాన్ని మీ పత్రికలో ప్రచురించవలసిందిగా కోరడమైనది.

# గోసేవలో శ్రీ శిరిడి సాయిసేవా సత్సంగ్ ట్రస్టు






**కర్నూలు ప్రతినిధి మార్చి 8 (రిపబ్లిక్ న్యూస్):** శ్రీ శిరిడి సాయిసేవా సత్సంగ్ ట్రస్టు బళ్లారి వారు మూగ ఆ జీవులకు సేవ చేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు. కర్నూలు లోని గోశాలలో కాళ్ళు సరిగాలేని ఆవులకు శిరిడి సాయి సేవా సత్సంగ్ ట్రస్టు, మహావీర్ లింబ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో కృత్రిమ కాళ్ల ను అమర్చారు. రెండు నెలల క్రితం గోమాతల కాళ్ళ కొలతలు తీసుకుని కృత్రిమ కాళ్లు తయారు చేసి నేడు అమర్చినట్లు నిర్వహాకులు తెలిపారు. కాళ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్న మూగజీవులకు కృత్రిమ అవయవాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. గోవులకు ఎలాంటి సేవ చేసేందుకైన సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.మూగ జీవులకు సేవ చేస్తున్న ట్రస్టు సభ్యులను గోశాల ప్రతినిధులు అభినందించారు. గోపాలకృష్ణ.రాజ్యలక్ష్మి. జవహర్ బాబు, నాయకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ చేసిన చంద్రకళా భాయ్



**కర్నూలు ప్రతినిధి**
**మార్చి 8 రిపబ్లిక్ న్యూస్**
అఖిల భారత బీసీ రిజర్వేషన్ పోరాట సమితి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకళా భాయ్ మతసామరస్యాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి అఖిల భారత బీసీ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ కాంతయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. చంద్రకళా భాయ్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే మహిళలను గుర్తించి వారికి ప్రాధన్యత ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆమె తెలిపారు. ఈసందర్భంగా చంద్రకళా భాయ్ ను బీసీ సంఘల ఆధ్వర్యంలో సన్మానించారు.

# పోలీసు కుటుంబాల మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ - ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్.






మహిళలు, బాలికల భద్రతే ధ్యేయమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , ఎపిఎస్పీ కమాండెంట్ 2 వ బెటాలియన్ దీపికా పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్, కర్నూలు ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోలీసు కుటుంబాల మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ను జిల్లా ఎస్పీ గారు , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ను ప్రారంభించారు మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడారు.ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పెషలిస్టు డాక్టర్ల చే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రంగాల్లో మహిళా సాధికారతను పెంపొందించాలన్నారు. కృషిని అభినందించాలన్నారు. లింగ సమానత్వం పై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్ధేశమన్నారు. ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ.మహిళలు భర్త, పిల్లల గురించే ఎప్పుడూ ఆలోచిస్తారే మహిళలు ఎప్పుడూ తమ ఆరోగ్యం గురించి ఆలోచించరన్నారు. ఎదైనా అత్యవసరమైతే తప్ప హాస్పిటల్ కు వెళ్ళరన్నారు.మహిళలు సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మన కోసం, మన ఆరోగ్యం కొరకు రోజూ కొద్ది సేపు సమయం కేటాయించి నడక, యోగా వంటివి చేయాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ కలిసి కర్నూలు అమీలియో, కర్నూలు నందికొట్కూరు రోడ్డులో ఉన్న ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లను శాలువతో సన్మానించి , మెమెంటోలు అందజేశారు. 2 డిఈకో, ఈసిజి, బిపి, షుగర్, హెచ్ బి, కంటీ పరీక్షలను అమీలీయో హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. పాప్ స్మియర్, మమోగ్రఫీ, బి.పి. షుగర్ పరీక్షలను ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. మొత్తం 324 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి , ఉచితంగా మెడిసిన్ ను పంపిణీ అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు అమీలియో హాస్పిటల్ డాక్టర్లు లక్ష్మీ ప్రసాద్, శృతి, రేవతి, విజయలక్ష్మీ, విష్ణుచంద్రిక, మునీరా బేగం, పవన్ తేజ ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు ఆదిత్య , శిల్ప, మార్కెటింగ్ టీం షేక్షావలి, రంజిత్ కుమార్, పోలీసు వేల్ఫేర్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి ఆర్. స్రవంతి , డిఎస్పీలు శ్రీనివాసాచారి, బాబు ప్రసాద్ , ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, భాషా, భాస్కర్ రావు , ప్రసాద్, సిఐలు, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు , మహిళా పోలీసులు , మహిళా హెూంగార్డులు మరియు పోలీసు కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

# అనాథ ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు



కర్నూలు ప్రతినిధి మార్చి 08 (రిపబ్లిక్ న్యూస్) నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు ఐటీడీపీ నాయకులు, కురువ, కురుబ,మాదాసి/ మాదారి కురువ సంఘల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని వెంకట రమణ కాలనీలోని కీర్తన అనాథ ఆశ్రమంలో ఆనాథ విద్యార్థులకు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించామని 36వ వార్డు ఐటీడీపీ అధ్యక్షుడు శివనారాయణ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కళ్లే శివ నారాయణ, సీ.జీ.శివయ్య, మధు,శివ,లక్ష్మీ నారాయణ, సురేష్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్టు చర్చ్ లో మహిళలకు సన్మానం...




కర్నూలు ప్రతినిధి మార్చి 0 8 (రిపబ్లిక్ న్యూస్)
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్టు చర్చ్ లో ఘనంగా నిర్వహించారు. చర్చ్ లో ఉపవాస ప్రార్ధనలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను చర్చ్ ముఖ్య నాయకులు సన్మానించారు. పాస్టరమ్మ సోఫియా, డాక్టర్. గ్లోవిని సన్మానించారు. ఈకార్యక్రమంలో కోల్స్ సెంటినియల్ బాప్టిస్టు చర్చ్ అధ్యక్షుడు ఏడిఏ లింకన్, సెక్రటరీ జాన్ విల్సన్, సంజీవరావు, జీ. రవికుమార్, ఆర్. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

**: ఎమ్మెల్యే జయసూర్య**

**: ఎమ్మెల్యే ను సత్కరించి ఉద్యోగుల సంఘం నేతలు**





**నందికొట్కూరు, మార్చి08, (రిపబ్లిక్ న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ను నందికొట్కూరు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రాగిని నర్సరాజు ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నందికొట్కూరు నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా రాగిని నరసరాజును జిల్లా కార్యవర్గం గత వారంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గతంలో ఉన్న అధ్యక్షులు అనివార్య కారణాలవల్ల అధ్యక్ష పదవి నుండి తప్పుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులు నర్సరాజు, అసోసియేషన్ సభ్యులు అందరూ శనివారం ఎమ్మెల్యే గిత్త జయసూర్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను గజమాలతో సత్కరించారు. అనంతరం వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.భువనేశ్వరి, కోశాధికారి పి.రాముడుఉపాధ్యక్షులు యం.నూరుల్లా, కృష్ణమూర్తి,నల్లబోతుల మద్దిలేటి లు, సంయుక్త కార్యదర్శులు మహబూబ్ భాషా,యం శ్రీనివాసులు, జాకీర్ లు మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ లు నందికొట్కూరు మండల వి ఆర్ ఓలు ఆనంద్, సుజితా సురేష్, బుద్ధకవి, నవ్య, సునంద తదితరులు పాల్గొన్నారు.

# జి పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో మహిళ దినోత్సవ వేడుకలు







కర్నూలు, ప్రతినిధి మార్చి 08(రిపబ్లిక్ న్యూస్)
మహిళా దినోత్సవ వేడుకలు జి. పుల్ల రెడ్డి డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం మహిళల సాధన, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధి పై అవగాహన పెంచేందుకు ప్రత్యేకమైన సందర్భంగా ఏర్పాటుచేయబడింది. వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రోలాజిస్ట్ డా. శంకర్ శర్మ పాల్గొని, మహిళల పోరాటాలు, సాధికారిత గురించి ప్రస్తావిస్తూ, సమాజంలో మహిళలకు ఉన్న ప్రాముఖ్యతను వర్ణించారు. ప్రసంగంలో, డా. శంకర్ శర్మ మహిళలు ప్రతి రంగంలోనూ అందరికీ ప్రేరణ కలిగించే నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, భాగస్వామ్యం సమాజానికి ఎంత అవసరమో వివరించారు. ఆయన మాట్లాడుతూ, మహిళా స్వశక్తికరణం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని మరియు ఈ దినోత్సవం మహిళల సామర్థ్యాన్ని గుర్తించే ఒక గొప్ప అవకాశం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్యవిద్య, పరిశోధన తదితర రంగాల్లో అభివృద్ధిని గమనిస్తూ మహిళల పాత్రను సమాజం లో మరింత ప్రాముఖ్యం ఇచ్చే అంశాలపై చర్చలు జరిగినవి. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్ డా. మురళీధర్ రెడ్డి, డా. భారతి,డా. నేహా మరియు ఇతర విభాగాధిపతులు విద్యార్థులు, వైద్యులు, మరియు ఇతర గౌరవనీయులైన వ్యక్తులు పాల్గొని ఈ ప్రత్యేక సందర్భాన్ని ఘనంగా జరుపుకున్నారు.











# కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం




## స్వయం సహాయక సంఘాల మహిళలు కోటీశ్వరులు కావాలి

## బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళలు బాధ్యత తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు ప్రతినిధి, మార్చి 08: (రిపబ్లిక్ న్యూస్) కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం నగరం లోని ఎమ్ఆర్సీ కన్వెన్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా పండుగలా జరుపుకోవడం సాధించడమే మహిళలు సాధించిన గొప్ప గెలుపుగా అభివర్ణించారు..మహిళల పట్ల లింగ వివక్ష, ఓటు హక్కు, చదువుకునే అవకాశం లేని పరిస్థితులను అధిగమించి నేడు ఈ స్థానానికి ఎదగడం అంటే ఇదంతా మహిళలు ప్రపంచ వ్యాప్తంగా చేసిన పోరాటమేనని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో, జిల్లాలో పొదుపు ఉద్యమం వల్ల మహిళల్లో చైతన్యం వెల్లివిరిసిందని కలెక్టర్ పేర్కొన్నారు..నేడు పొదుపు సంఘాల వద్ద ఉన్న డిపాజిట్ లు కలిపితే ఒక బ్యాంక్ సరిపోదని కలెక్టర్ ప్రశంసించారు. ప్రత్యేకంగా కర్నూలు జిల్లా లో పొదుపు ఉద్యమాన్ని చారిత్రక అంశంగా అభివర్ణిస్తూ, జిల్లాలో పొదుపు మహిళలు అద్భుత విజయాలు సాధించారని, వారు సాధించిన విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు..సమాజంలోనే కాదు కుటుంబంలో కూడా మహిళ పాత్ర చాలా విశిష్టమైనదని కలెక్టర్ తెలిపారు.. పిల్లల్ని పెంచడం, విద్యాబుద్ధులు నేర్పించడం, వారిని ప్రయోజకులుగా చేయడంలో తండ్రి బాధ్యత కంటే తల్లి బాధ్యత ఎక్కువని కలెక్టర్ ప్రశంసించారు.జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టే బాధ్యతలో మహిళలు తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు..జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని కలెక్టర్ తెలుపుతూ, మీ గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే ఐసిడిఎస్ పిడి కి సమాచారం ఇచ్చే విధంగా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ మహిళలకు తెలిపారు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా మహిళలకు చేయూత అందించడం జరుగుతోందన్నారు..ఇందులో భాగంగా సెర్ప్ నుండి బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ. 100 కోట్లు, మెప్మా నుండి రూ.34 కోట్లు అందించడం జరుగుతోందని, నిన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎమ్ఎస్ఎంఈ ప్రోగ్రాం కింద రూ. 55 కోట్ల రుణాలను అందించడం జరిగిందన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలు గతంలో లక్షాధికారి కావాలన్న లక్ష్యంతో పని చేసే వారని, ఇప్పుడు ఆ లక్ష్యం కోటీశ్వరురాలు గా ఎదిగేలా ఉండాలన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయని, అయితే వీటికి తగిన మార్కెటింగ్ లేదన్నది తన అభిప్రాయం అన్నారు.. ఇందుకు సంబంధించి %వాచీణజ (శీజూవఆ అవ్-షశీతీని టశీతీ ౕఅస్రత్ఘ్రీ ఎశీఎవవతీఎవ%)ప్లాట్ ఫాం ను వినియోగించుకుని స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఫోటో లేదా వీడియో తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసినట్లయితే ఉత్పత్తుల ఆర్డర్లను ఎక్కువగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.. దీనికి సంబంధించి ఫ్లిప్కార్ట్ తో కూడా ప్రభుత్వం టై అప్ అవుతోందని, %వాచీణజ% లో వెంటనే స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎన్రోల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు...తద్వారా భవిష్యత్తు లో ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.ఈరోజు %వాచీణజ% కింద దాదాపుగా 6000 మందిని ఎన్రోల్ చేయడం జరిగిందన్నారు.. ఎంఎస్ఎమ్ఈ ల కింద మహిళలకు ఈరోజు దాదాపు రూ. 13.27 కోట్ల రుణాలు, ర్యాపిడో ప్రోగ్రాం కింద ఎలెక్ట్రిక్ స్కూటీ లను 25 మంది సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా బీసీ కార్పొరేషన్ నుండి 50 మందికి ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తున్నామన్నారు...ఈ అవకాశాలను అన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.కుట్టు శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకున్న వారికి కర్నూలు ఎంపీ ఎంపీ ల్యాడ్ కింద 60 కుట్టు మెషీన్ లను అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు..రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వ సహాయంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్స్, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ నుండి డివిజన్ కి 200 మంది చొప్పున 600 మందికి మిల్లెట్ బేకింగ్ మీద శిక్షణను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు.. మహిళలందరూ ఈ అవకాశాలను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుని ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు..కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మహిళలు, అటు పుట్టినింటిలోనూ, ఇటు మెట్టినింటి లోనూ బరువు బాధ్యతలు మోస్తూ అమోఘమైన పాత్ర పోషిస్తారన్నారు. ప్రతి మగవాడి వెనుక ఒక మహిళ ఉంటుందనేది ఒక నగ్న సత్యం అన్నారు. ఇందుకు తానే ఒక సాక్ష్యం అని, తన భాగస్వామి సహకారంతోనే చిరుద్యోగి స్థాయి నుంచి ఎంపీ స్థాయికి చేరుకున్నానని ఎంపీ తెలిపారు.. జిల్లా లో పరిపాలనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డిఆర్ఓ, పోలీస్, తదితర డిపార్ట్మెంట్ లలో మహిళలు ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు.. రానున్న రోజుల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు వస్తే మహిళల పాత్ర చాలా అమోఘంగా ఉంటుందన్నారు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అని, మహిళల కొరకు డ్వాక్రా సంఘాలను కూడా స్థాపించి, మహిళల్లో చైతన్యం తెచ్చారన్నారు.. పొదుపు చేసుకుంటూ వ్యాపారాలు చేస్తూ మహిళలు లక్షాధికారులయ్యారని, ఇప్పుడు కోటీశ్వరులు అవుతామనే లక్ష్యంతో వారు ఉన్నారని, ఇది ముఖ్యమంత్రి వల్లనే సాధ్యమయిందని ఎంపీ తెలిపారు.

కూటమి ప్రభుత్వం మహిళల పట్ల చిత్తశుద్ధితో వుందన్నారు.. ఎన్నడూ లేని విధంగా, జిల్లాలో %మీవీజు% క్రింద, బిసి వెల్ఫేర్ , ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల ద్వారా మహిళలకు రూ.150 కోట్లతో చేయూత అందించడం జరుగుతోందన్నారు. మహిళలందరూ చైతన్యవంతులై, తమ పిల్లలను కూడా బాగా చదివించి కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు..ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారని, కుటుంబ బాధ్యతల్లో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తారన్నారు.. పొదుపు మహిళలు రుణాలను పొంది ఆర్థికాభివృద్ధి సాధించారని, బ్యాంకులు కూడా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఇలాగే ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కోరారు..జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1917 లో రష్యన్ రెవల్యూషన్స్ సందర్భంగా మహిళా హక్కుల కోసం పోరాడుతున్న నేపథ్యంలో మార్చి 8 వ తారీకును గుర్తు చేసుకుంటూ 1922 లో మార్చి 08 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల హక్కులు, అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మహిళల కోసం దీపం 2 పథకంతో పాటు, వివిధ పథకాల ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతోందని తెలిపారు.. వీటిని సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలని జేసీ కోరారు..డిప్యూటీ మేయర్ రేణుకా శిద్దారెడ్డి మాట్లాడుతూ మగ పిల్లలకు చిన్నతనం నుండి బాలికల పట్ల నడుచుకునే విధానం పై అవగాహన కల్పించాలని సూచించారు.. మహిళలు చాలా సామర్థ్యం కలిగిన వారని, మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తున్న క్రమంలో ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు..వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి తగిన



ప్రోత్సాహం ఇస్తోందన్నారు..మహిళా ఇంటా,బయటా సమర్థవంతంగా తన పాత్ర పోషిస్తోందని, తన కుటుంబం ఫ్యాక్షన్ కు బలి అయినా కూడా తాను ధైర్యంగా ఉంటున్నానని, ఆడది అంటే అబల కాదని ఒక మహిళా శక్తి అని నిరూపించుకోవాలన్నారు. మహిళలు ముందుకు వచ్చి పిల్లలను చదివించుకోవాలని, పిల్లల చదువు కొరకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కలుగచేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజమ్మ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, డిఆర్వో సి.వెంకటనారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పీడీ శివ నాగ లీల, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అరుణ మహిళల గొప్పతనం గురించి కొనియాడారు..ఈ కార్యక్రమంలో కర్నూలు మునిసిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి మైనార్టీ కార్పొరేషన్ అధికారి సబిహా పర్వానా, రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకట లక్ష్మి, తదితర జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..అంతకు ముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్, ఎంపీ, జేసీ తదితరులు సందర్శించి, డ్వాక్రా సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు..











# మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృషి

**సమాజ నిర్మాణలో అసలైన శిల్పి..స్త్రీమూర్తి**

**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**



అమరావతి,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):

సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ది పొందారని పవన్ కల్యాణ్ చెప్పారు. 'స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాం. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు కాన్పులతో సంబంధం లేకుండా ప్రసూతి సెలవులు.

**మహిళా దినోత్సవం కానుక: ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు తీపి కబురు**

**గతంలో రెండు కాన్పుల వరకే సెలవుల నిబంధన.**

**మార్కాపురంలో మహిళా దినోత్సవం వేడుకలో సీఎం ప్రకటన.**

**జనాభా సమతుల్యతకు ప్రభుత్వం చర్యలు.**



అమరావతి,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):

మహిళా ఉద్యోగుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు కాన్పుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రసూతి సెలవులు మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గతంలో ఇద్దరు పిల్లల వరకు మాత్రమే ప్రసూతి సెలవులు ఇచ్చేవారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దేశంలో జనాభా సమతుల్యతను కాపాడాల్సిన అవసరం ఉందని, యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను విడనాడి ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

పాశ్చాత్య దేశాల్లో తక్కువ జననాల వల్ల వస్తున్న సమస్యలను గుర్తు చేస్తూ, పిల్లలను కనడం, వారిని పెంచడం ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన అన్నారు. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధనను ప్రభుత్వం తొలగించింది. తాజాగా, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవుల విషయంలో కూడా నిబంధనలను సడలించింది. ఈ నిర్ణయం ద్వారా, ప్రభుత్వ ఉద్యోగినులు ఎంత మంది పిల్లలను కన్నా వారికి జీతంతో కూడిన ప్రసూతి సెలవులు లభిస్తాయి.

# ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాల ప్రదానం

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**పురస్కారాలు అందుకున్న రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి, విజయ్ కుమారి, రత్నలక్ష్మి, వెంకటేశ్వరి.**

**సత్వర కార్యచరణ లక్ష్యంతో మహిళల సమగ్ర అభివృద్ధి : వక్తలు**




ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కార గ్రహీతలు రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి, విజయ కుమారి, రత్న లక్ష్మీ, వెంకటేశ్వరి లతోనంద్యాల వైద్యులు

నంద్యాల మార్చి 8 (రిపబ్లిక్ న్యూస్) :

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోరామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలు ప్రారంభించారు.ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి,ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయ కుమారి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు మరియు కవయత్రి రత్నలక్ష్మి,సంఘమిత్ర ద్వారా సామాజిక సేవలు అందిస్తున్న వెంకటేశ్వరి లను శాలువ, పూలమాల, జ్ఞాపిక, పురస్కార ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ సత్వర కార్యచరణ ద్వారా మహిళల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ మసూదనరావు,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని, మహిళల అభివృద్ధి దేశ పురోగతికి కీలకమన్నారు. మహిళల అభివృద్ధి తో పాటు మహిళల రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ వసుధ,డాక్టర్ హరిత,మహిళా విభాగం నంద్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ అనూష, మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శులు డాక్టర్ సుసుమ, డాక్టర్ శైలజ, సీనియర్ వైద్యులు డాక్టర్ కార్తీకి, డాక్టర్ సత్యశివసుందరి, డాక్టర్ నాగరేఖ,డాక్టర్ లలిత, డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్,డాక్టర్ తనూజ, డాక్టర్ ఆరీఫా బాను,డాక్టర్ జాస్మిన్ సుల్తానా, రామకృష్ణ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రగతి,డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ, ,డాక్టర్ మధు సూచనరావు,డాక్టర్ సహదేవుడు, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత్ రెడ్డి , కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు

# వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పాలన ప్రజా పాలన, మరియు మహిళా అభ్యున్నతికి పాటు పడేది

## వైస్సార్సీపీ మహిళా నాయకులు

**కర్నూలు ప్రతినిధి మార్చి 0 8 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూల్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ఆదేశాల తో వైస్సార్సీపీ మహిళా నాయకురాళ్లు మహిళా దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే మహిళలకు సాధికారత లభించిందని కర్నూలు లోవైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే మహిళలకు సాధికారత లభించిందని కర్నూలు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు అనేక హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇప్పటికీ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బాబు చెప్పే మాటలన్నీ అబద్దాలతోనే ప్రజలను మహిళలను మభ్యపెడుతున్నారు తప్ప మహిళలకు ఏమి చేయరని వారు విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అమ్మఒడి వైయస్సార్ చేయూత ఆసరా వంటి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించాలని వారు కొనియాడారు. మహిళ అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని వారు కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు అనేక హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇప్పటికీ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బాబు చెప్పే మాటలన్నీ అబద్దాలతోనే ప్రజలను మహిళలను మభ్యపెడుతున్నారు తప్ప మహిళలకు ఏమి చేయరని వారు విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అమ్మఒడి వైయస్సార్ చేయూత ఆసరా వంటి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించాలని కొనియాడారు. మహిళ అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని కోరారు.

## రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవ వేడుకలు..

### శకుంతల రాయలసీమ



కర్నూలు ప్రతినిధి మార్చి 8 (రిపబ్లిక్ న్యూస్): రాయలసీమ మహిళా సంఘ్ నిర్వహిస్తున్న కర్నూల్ అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. వసతి గృహ నిర్వాహకురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, మహిళలు ఎలా ఎదగాలి ఏదైనా కష్టం వచ్చినప్పుడు పిరికి వారిలా మరణం వరకు వెళ్తూ ఉంటారు. క్షణికావేశంలో క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా మనం ఏంటో బతికి చూపించాలి అని ఆమె అన్నారు. వసతి గృహములోని మధ్య మహిళల మధ్య కేక్ కట్ చేసి అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన బహుమతులు అందజేశారు. అలాగే షెల్టర్ లో వాళ్లందరికీ వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగింది. మహిళలు షెల్టర్ లోని వారు సన్మానం చేసి వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మహిళలు వసతి గృహంలోని మహిళలు అందరు పాల్గొన్నారు.

# క్రీడలు అభ్యసన సామర్థ్యాన్ని పెంచుతాయి





కర్నూలు ప్రతినిధి మార్చి 08 (రిపబ్లిక్ న్యూస్) విజయం సాధించిప్పుడు వాటి ఫలితాన్ని ఎలా నిర్వహించాలి, వైఫల్యాలను ఏవిధంగా ఎదుర్కోవాలో క్రీడలునేర్పిస్థాయని హైస్కూలు ఆర్ అండ్ డి విభాగము నరేష్, ఈ కిడ్స్ విభాగము ఆర్ అండ్ డి రూప్ కోస్ తెలిపారు. స్కూల్ ఎ జి ఎం రమేశ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్కూర్ బంగ్లా నారాయణ పాఠశాల ఆవరణంలో శనివారం హైస్కూల్ విభాగం విద్యార్థులకు నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్ పి ఎల్) పోటీలను స్వాగతోత్సవ నృత్యం అనంతరం అతిథుల చేతుల మీదుగా క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలు ప్రారంభించారు. అనంతరం అతిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నిరంతరం క్రీడల్లో పాల్గొనే వ్యక్తి శారీరక, మానసిక వృద్ధిలో చెందడమే కాకుండా ఆత్మవిశ్వాసం కలిగి ఉంటారన్నారు. క్రీడలలో భాగస్వామ్యం అయినప్పుడే పిల్లలూ చదువు వైపు ఆకర్షితులవుతారని, అప్పుడే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. తేడా పోటీల్లో భాగంగా విద్యార్థుల మార్చి ఫస్ట్, సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమోటోస్, మెడల్స్ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపల్స్ అన్వర్ భాష, రామాంజనేయులు, శ్రీనివాసరెడ్డి, హై స్కూల్ కోఆర్డినేటర్స్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో మహిళా దినోత్సవం






కర్నూలు ప్రతినిధి మార్చి 8 (రిపబ్లిక్ న్యూస్):

కర్నూలు మార్కెట్ యార్డు నందు మహిళా దినోత్సవం నిర్వహించడమైనది. మహిళా దినోత్సవం పురస్కరించుకొని యార్డు నందు పనిచేయుచున్న మహిళా కార్మికులకు ఆటాల పోటీలు నిర్వహించి గెలిచిన మహిళా కార్మికులకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతు మహిళలు ప్రతి రంగం లో ముందు ఉండాలి అని యార్డు నందు మహిళా కార్మికులకు యే సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం నందు కార్యదర్శి శ్రీమతి జయలక్ష్మి పాటూ సీపీఎం నాయకులు నీ ర్మలమ్మ, రాముడు, హమాలీలు , కార్యాలపు సిబ్బంది పాలుగొన్నారు. అనంతరం మహిళ కార్మికులకు బోజన సదుపాయం కల్పించడం జరిగినది.

# మహిళలకు బాధ్యతలు అప్పగిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

**జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి వెల్లడి.**




**కర్నూలు,ప్రతినిధి మార్చి 08(రిపబ్లిక్ న్యూస్)**

యత్ర నార్యంతు పూజ్యతే .. తత్రే దేవతా " ఎక్కడ మహిళలు పూజింపబడుతారో అక్కడ దేవతలుంటారన్నది నగ్నసత్యమనీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలియజేశారు. ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు పార్లమెంట్ తెలుగుమహిళ అధ్యక్షురాలు శ్రీమతి యస్. ముంతాజ్ గారి ఆధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీ కె.వి. సుబ్బారెడ్డి శ్రీమతి కె. వి. పద్మలతారెడ్డి శ్రీమతి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, బి. సంజీవలక్ష్మి లు ముఖ్యులుగా హాజరైన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడటం జరిగినది.కార్యక్రమంలో భాగంగా మహిళలు బారీ కేక్ ను కట్చేసి ఒకరికొకరు పంచుకొన్నారు. అనంతరం పార్టీ నాయకులు విధ్యాసంస్థల అధినేత కె.వి. సుబ్బారెడ్డి మహిళలకు కుట్టుమిషన్లు, మరియు సైకిళ్లను అందజేశారు. కార్యక్రామాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని విషయాలలోను పురుషులతో సమానంగా పోటిపడుతూ ముందుకు వెల్తున్నారనీ తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు కీ,, శే,, శ్రీ నందమూరి తారక రామారావు మహిళల పట్ల భావంతో వారిని అన్ని విధాలుగా ప్రోత్సాహించారనీ, ఆస్తిలో సమాన హక్కును మహిళలు పొందేలా చేశారనీ, అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోపాటు రాజకీయాలలో కూడా వారికి రిజర్వేషన్లు అమలు చేశారనీ, దీనితో ఎంతో మంది ఉన్నత పదవులను కూడా అదిష్టించారనీ, అనాడు యన్.టి.ఆర్. చూపిన చోరతో మహిళలు రాణించగలిగారనీ, వారి తర్వాత ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టిననారా చంద్రబాబునాయుడు రాజకీయాలలో మహిళలను ప్రోత్సాహించడమేకాక అత్యున్నతమైన స్పీకర్ పదవికి ఒక యస్.సి మహిళ శ్రీమతి కావలి ప్రతిభాభారతి ని ఎంపికచేశారనీ, అలాగే మహిళలు వృద్ధిలోకి రావలన్న ఉద్దేశంతో పొదుపు గ్రూపుల ఏర్పాటులోను, డ్వాక్రా సంఘాలు, మెప్మా గ్రూపులకు నాందీ పలికారనీ, ఈ రోజు ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకోగలిగారనీ వివరించారు. ఈ రోజు భారత రాష్ట్రపతిగా, దేశ ఆర్థిక మంత్రిగా, డిల్లీ ముఖ్యమంత్రిగా, రాష్ట్ర హోరీం మంత్రిగా మహిళలే కొళినసాగుతున్నారనీ, ఇదిహిళాలోకానికి గర్వకాణంగా ఉన్నదనీ వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, మల్లేశ్వరి, రాణి, జానకమ్మ, నాజీమ్ మొదలగు మహిళలతో పాటు పార్టీ నాయకులు పి. రామచంద్రనాయుడు. పి.హనుమంతరావు చౌదరి, కె.మహేష్ గౌడ్, కె. చంద్రకాంత్, బాలవెంకటేశ్వరరెడ్డి, సత్రం రామక్రిష్ణుడు, బెత క్రిష్ణుడు, ఆర్. బాబురావు, యస్. షేక్షావలి, ఆదిత్యారెడ్డి, పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల నిర్వహణ 'అద్భుతం'

**- 93.18% శాతం లబ్దిదారులు సంతృప్తి**

**-7.20 లక్షల మంది ఆకలి తీర్చిన 5 అన్న క్యాంటీన్లు**

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు వెల్లడి**





కర్నూలుబీ ప్రతినిధి మార్చి08 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు నగరంలో అన్న క్యాంటీన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని, దానికి ప్రజల ఫీడ్బ్యాక్కే నిదర్శనమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం ఆయన పాత బస్టాండ్, కలెక్టరేట్, ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్న క్యాంటీన్లను ఆకస్మిక తనిఖీలు చేశారు. టిఫిన్ చేస్తున్న లబ్దిదారులను ఆత్మీయంగా పలకరించి, ఆహర రుచి, శుభ్రత, నిర్వహణలపై ఆరా తీశారు. అక్కడే ఉన్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్న క్యాంటీన్ల నిర్వాహకులకు కమిషనర్ పలు సూచనలు చేశారు. మెనూలో ఉన్న ఆహార పదార్థాలను, స్వచ్ఛమైన తాగునీరును ప్రజలకు తప్పనిసరిగా అందించాలని, ఆవరణలో శుభ్రత, డస్ట్బిన్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే నగరపాలక అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అనంతరం మెనూ, భోజనం వడ్డింపు, టోకెన్ల జారీ విధానాన్ని కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు బయటకు వచ్చినప్పుడు భోజనం కోసం వందల రూపాయలు ఖర్చు చేయలేక పస్తులు ఉంటారని, వారిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కే భోజనం అందించే అన్న క్యాంటీన్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హతలేమి లేకుండా కేవలం రూ.5 లు ఉంటే చాలు, పెద్ద హోటల్లో అందించేంత మెనూతో, అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో మూడు పూటలా ప్రజలు భోజనం చేయవచ్చన్నారు. నగరంలో అన్న క్యాంటీన్లు అద్భుతంగా, సంతృప్తికరంగా ఉన్నాయంటూ, భోజనం చేసిన లబ్దిదారుల్లో 93.18 శాతం తమ ఫీడ్బ్యాక్లో తెలిపారని వెల్లడించారు. నగరంలో ఐదు మాసాల క్రితం 5 అన్న క్యాంటీన్లను ప్రారంభించగా, ఇప్పటికీ 7,20,652 మంది భోజనం చేశారని కమిషనర్ పేర్కొన్నారు.

# కర్నూలు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం





కర్నూలు ప్రతినిధి మార్చి 0 8 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం అని మహిళా న్యాయవాదులు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు లక్ష్మీ, మేరీ,సంపత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ....జిల్లా ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మాభిమానం కలిగి ఉంటారన్నారు. మహిళలు సర్వశక్తివంతులని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగంలో వున్నా,వ్యాపార, రాజకీయ ఇతర రంగాలలో స్థిరపడాలన్నా.ఆయా రంగాలలో ఉత్తమ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. నిర్దేశించిన ఏ చిన్న పనైనా ప్రణాళిక బద్ధంగా నిర్వహించి 100 శాతం విజయం సాధించగలిగే సత్తా వారిలో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉమాదేవి,జయలక్ష్మి, ఇందుమతి,వనజ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని

## నిరూపించిన బదిర ( మూగ, చెవిటి ) మహిళలు.

**బధిర మహిళల మధ్య ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందం.**

**- భారతదేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది.- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**





నంద్యాల, మార్చి 8, రిపబ్లిక్ న్యూస్ ::
ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని బధిర మహిళలు నిరూపించారని, భారతదేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు రాష్ట్ర నలు మూలల నుంచి నంద్యాలకు వచ్చిన బధిర ( మూగ, చెవిటి ) మహిళల మధ్య ఘనంగా తాను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో రాష్ట్ర స్థాయి బదిర ( మూగ, చెవిటి ) మహిళలు వేడుకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు.
ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొందరికి అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసిన ఎన్నో తప్పులు చేస్తున్నారని, వాటికీ భిన్నంగా మూగ, చెవిటి ( బధిర ) మహిళలు వారిలో లోపం ఉన్నా ఉన్నత చదువులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలను పోషిస్తూ తాము ఎవరికీ తక్కువ కాదని నిరూపిస్తున్నారని వారికి నా హ్యాండ్సఫ్ అని ఎంపీ శబరి అన్నారు.
శుభ కార్యలలో కేక్ కట్ చేసి ఆనందం కోసం



శబ్దంతో కూడిన చప్పట్లు కొట్టడం చూశామని, అయితే ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో మూగ, చెవిటి ( బధిర ) మహిళలు కేక్ కట్ చేయగానే రెండు చేతులు పైకెత్తి చేతులు ఊపుతూ ఆనందం వ్యక్తం చేయడం తనను కలిచి వేసిందన్నారు. ప్రతి విద్యార్థిని మధ్యలో చదువు ఆపుకోవద్దని, చదువు మహిళకు మనో ధైర్యం అందిస్తుందని, సమాజంలో మహిళ గౌరవంగా జీవించేందుకు చదువు ఆయుధంగా ఉపయోగపడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉద్యోగ, ఉపాధి చేస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్న బధిర మహిళలే అందుకు స్ఫూర్తి అని నిజమైన మహిళా సాధికారత అంటే ఇదేనని, అన్ని రంగాల్లో మహిళలు రానించాలని, రాష్ట్ర నలుమూలల నుంచి నంద్యాలకు వచ్చి తనకు అపూర్వ స్వాగతం పలికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పండుగలా నిర్వహించిన బదిర ( మూగ, చెవిటి ) మహిళలకు నా ధన్యవాదములు అని ఎంపీ శబరి అన్నారు. వికలత్వం శాపం కాదని, వాటిని అధికమించి ముందుకు సాగే మహిళలు ఏ సమస్య, కష్టం వచ్చిన మీ ఎంపీ బైరెడ్డి శబరి ఉన్నారన్నది మరచిపోకుండా తనకు ఫోన్ చేయాలని ఎంపీ చెప్పడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యాలూరి మెట్ట వద్ద ఉన్న నవజీవన్ మూగ, చెవిటి పిల్లల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బధిర మహిళా సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ ఎం. మేరీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విష్ణుప్రియ, రాష్ట్ర కమిటీ సభ్యురాల్లు టీ ఆర్ వి సత్యవాణి, ధరణి, స్వర్ణ, మంజుల, వరలక్ష్మి, రామాంజనమ్మ, తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ మూగి. వినీత, నంద్యాల జిల్లా కోర్టు జూనియర్ అసిస్టెంట్ పాశం వెంకట కళ్యాణి తదితర బధిర మహిళలు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు.

# మహిళా వృద్ధి దేశాభివృద్ధి..

**న్యూక్లియస్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం**



నంద్యాల మార్చి 8 (రిపబ్లిక్ న్యూస్) :పట్టణం లోని న్యూక్లియస్ కళాశాలలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.కళాశాల డైరెక్టర్లు మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య వక్తగా రచయిత కొప్పుల ప్రసాద్ పాల్గొని నేడు "మహిళా వృద్ధి దేశాభివృద్ధి" అని నేడు మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నప్పటికీ సమాజంలో వివక్షత ఇంకా ఎదుర్కొంటున్నారని వారిపై అత్యాచారాలు నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయని చెప్పారు . డైరెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ సహనంలో భూదేవితో సమానమని ఏ రంగం విజయం సాధించాలన్నా మహిళల చేతుల్లోనే ఉందని కొనియాడారు. వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ఎదగాలని వారి శ్రమకు విలువ కట్టలేం చెప్పారు.అనంతరం కళాశాలలో సీనియర్ అధ్యాపకురాలు ప్రియాంకను సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు తొలి ప్రాధాన్యం

**మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

గుంటూరు,అమరావతి,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల పూర్తి భద్రతకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో వంద శాతం చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లోనూ శిక్షణ పొందాలి అని సూచించారు. సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్ టెస్టింగుల కోసం త్వరలో ప్రత్యేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టబోతున్నాం.. వాట్సాప్ ద్వారా రెండు వందల సేవలు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.. మన జిల్లా, మన మండలం, మన ప్రాంతాల అభివృద్ధికి మహిళల తోడ్పాటు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల, ప్రతి హాస్టల్లో ÷న్ రైస్ అందించబోతున్నాం.. రాజకీయాల్లో మహిళలు మరింతగా ఎదగాలి అని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

# నేటినుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

**భారీగా ఏర్పట్లు చేసిన తిరుమల అధికారులు**

**ఉత్సవాల నేపథ్యంలో ఆర్జిత సేవలు రద్దు**

తిరుమల,,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్): శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 9వ తేదీఆదివారం రాత్రి 7 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి. ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్ప చుట్టూ నీటి జల్లులు పడేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు.తెప్పోత్సవాల కారణంగా 9, 10వ తేదీల్లో సహస్రదీపాలంకారణ సేవ, మార్చి 11, 12, 13 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారణసేవను రద్దు చేశారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుంచి జరుగుతున్నాయి. సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో 'నీరాళి మండపాన్ని' నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి. తొలిరోజు సాయంత్రం సీత ,లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధులలో ప్రదక్షిణగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

# మహిళా కానిస్టేబుల్‌కు సీమంతం

**ఆశ్చర్యానికి గురిచేసిన హోంమంత్రి అనిత**





విజయనగరం,మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్): ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఓ మహిళా కానిస్టేబుల్‌ను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనిత.. విశాఖ జిల్లాలోని మహిళా కానిస్టేబుల్ రేవతి ఇంటికి వెళ్లారు. కానిస్టేబుల్ రేవతి, ఆమె కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం రేవతికి ఘనంగా దగ్గరుండి సీమంతం చేశారు. దీంతో రేవతి భావోద్వేగానికి గురయ్యారు. మంత్రి వంగలపూడి అనిత అనుకోని అతిథిలా ఓ మహిళా హోంగార్డు ఇంటికి వెళ్లారు. విజయనగరం జిల్లా పోలీసు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న సీనియర్ మహిళా హోంగార్డు ప్రమీల ఇంటికి వెళ్లి.. ఆమెకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రమీల, ఆమె కుటుంబసభ్యులతో కాసేపు ముచ్చటించిన హోంమంత్రి అనిత.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా హోంగార్డుకు చీర, పండ్లు అందజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఉన్నారు.

# మార్చి-1 వ తేదీ నుండి అమలులోకి వచ్చిన ట్రాఫిక్ రూల్స్

**గురించి ప్రజలకు అవగాహన కల్పించిన పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు.**



**పాములపాడు మార్చి 8 రిపబ్లిక్ న్యూస్:**-మండల కేంద్రమైన పాములపాడులోనీ, బస్టాండ్ లో ఈ మార్చి- 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చిన ఏపీ ట్రాఫిక్ రూల్స్ గురించి ఎస్సై- కే.సురేష్ బాబు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్లో అమల్లోకి వచ్చిన కొత్త ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనదారులకు లైసెన్స్ లేకపోతే 5వేల రూపాయలు, హెల్మెట్ ధరించకపోతే 1000/- రూపాయలు, బండికి ఇన్సూరెన్స్ లేకపోతే మొదటిసారి 2000/-, రెండవసారి 4000/- రూపాయలు, వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే మొదటిసారి 1500/- రూపాయలు, రెండవసారి 10వేల రూపాయలు, (రేసింగ్) అంటే ప్రమాదకరమైన హై స్పీడ్ డ్రైవింగ్ చేస్తే మొదటిసారి 5000/- రూపాయలు, రెండవసారి 10వేల రూపాయలు, త్రిబుల్ రైడింగ్ మరియు ఓవర్ స్పీడ్ తో వాహనం నడిపితే 1000/- రూపాయల జరిభారాల ప్రకారం వసూలు చేయడం జరుగుతుందన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ఈ ట్రాఫిక్ నిబంధనలు ప్రకారము లోబడి ప్రయాణించి, ప్రమాదాలకు గురి కాకుండా, తమ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. అదేవిధంగా చిన్నపిల్లలు, యుక్త వయసు ఉన్న వాళ్లకు సెల్ ఫోన్లు ఇవ్వకండి, వాళ్లు సెల్ ఫోన్ వాడినట్లయితే చెడు వ్యసనాలకు బానిసై, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవచ్చునని, పిల్లలపై తల్లిదండ్రులు ఎల్లప్పుడు నిఘా పెట్టి, జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో ఎవరు కూడా చిన్నచిన్న తగాదాలకు, గొడవలు పడి విరోధాలు తెచ్చుకోకుండా మంచి ప్రవర్తనతో, స్నేహపూర్వకంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ పవన్ కుమార్, తదితర పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నంద్యాల క్రైం, మార్చి,8 (రిపబ్లిక్ న్యూస్):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కర్నూల్ రేంజ్ డిఐజి ప్రవీణ్, నంద్యాల ఇన్చార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ యుగంధర్ బాబు సూచనలతో జిల్లా పట్టణ కేంద్రంలోని రాజారెడ్డి కన్వెన్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల సబ్ డివిజన్ ఎస్. డి.పి. ఓ అడిషనల్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్, జిల్లా సాయుధబలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ అధికారి సునీత, నిర్మల జయరాం, హాజరై ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత వారం రోజులుగా వివిధ పాఠశాలల్లో మహిళ సాధికారిక గురించి వ్యాసరచన ,వకృత్వ, చిత్రలేఖనం మొదలగు పోటీలలో మొదటి,రెండవ,తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... అందరికీ అంతర్జాతీయ "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేశారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని మన పురాణాలు చెబుతున్నాయి. ప్రస్తుత





సమాజంలో మహిళలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో సత్తా చాటుతున్నారని, పురుషులతో సమానంగా స్త్రీలు కూడా విద్య, ఉద్యోగం, రాజకీయ, ఆర్థిక ,సామాజిక రంగాలలో రాణించాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న మహిళలు అటు కుటుంబాన్ని ఇటు ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేస్తూ జీవితంలో రాణించడం అనేది చాలా గొప్ప విషయమని అందుకు ఇక్కడున్న మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. కుటుంబ ఆర్థిక బారాన్ని సైతం స్త్రీ శక్తి మోస్తుందని, స్త్రీలు ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషులతో తామేమీ తీసిపోమని చాటిచెబుతూ, ఎన్నెన్నో అద్భుతాలు సాధించడం స్త్రీ శక్తికి ఇది గర్వకారణం. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కుటుంబం పట్ల అత్యంత శ్రద్ధగా బాధ్యతగా మెలిగేది స్త్రీయే అని అన్నారు. భారతదేశంలో ముఖ్యమైన ఉన్నత పదవులలో మహిళలు ఉన్నారని ఇది స్త్రీ శక్తికి నిదర్శనం అని తెలియజేశారు. సమాజంలో ఆడవాళ్లకు రక్షణ కల్పించడానికి మనం ఎల్లప్పుడూ ముందుండాలని ఒక మహిళ ధైర్యంగా తమ రక్షణ కొరకు పోలీస్ స్టేషన్ కు వచ్చి కంప్లైంట్ ఇచ్చే విధంగా సమాజంలో మార్పు తీసుకొని రావాలని తెలియజేశారు. ప్రతి స్టేషన్ లో నిర్వహిస్తున్న ఉమన్ హెల్ప్ డేస్కులను ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగించాలని తెలియజేశారు. ఇక్కడ ఈ సమయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది చేసిన కృషిని అభినందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు జయరాములు, రమేష్ కుమార్, కంబగిరి రాముడు మోహన్ రెడ్డి ,సూర్య మౌళి, సుధాకర్ రెడ్డి ,ఇస్మాయిల్ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ తోనే మహిళల ఆర్థిక స్వావలంబనకు పునాది

**మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం**
**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఇన్ చార్జి మంత్రి ఫరూక్**
**నెల్లూరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు**



**నెల్లూరు మార్చి 8 (రిపబ్లిక్ న్యూస్) :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా చేపట్టిన విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలలో మహిళల ఆర్థిక స్వావలంబనకు పునాది వేశారని నెల్లూరు జిల్లా ఇన్ చార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.
శనివారం నెల్లూరు నగరంలోని కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. మొదట మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. సమావేశానికి హాజరైన మహిళలను ఉద్దేశించి ఇన్ చార్జి మంత్రి ఫరూక్ ప్రసంగించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. 1986-87లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ చైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషిచేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా వున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం షాదీ ముబారక్ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నదని అన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే మహిళల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, కుట్టుమిషన్లు అందించనున్నట్లు మంత్రి ఫరూక్ హర్షద్వారాల మధ్య ప్రకటించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని అన్నారు. సృష్టికి మూలం మహిళే అని, తల్లిగా, భార్యగా, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధ్కెర్యం, ఆత్మ గౌరవంతో ఏద్కెనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామని అన్నారు. కుటుంబ వ్యవస్థను సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తున్న మహిళలు అదే ఓర్పుతో అనుకున్న లక్ష్యాల వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన అనంతరమే సమాజంలో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, ఆస్తిలో హక్కు కల్పిస్తే, సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థికపరిపుష్టికి కృషిచేశారని అన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సృష్టికి మూలస్తంభాలు మహిళలని, ఆ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు.

**మహిళలకు రూ.440 కోట్లు మెగా చెక్కులు పంపిణీ**

మహిళలకు స్వశక్తితో జీవించేందుకు మహిళా దినోత్సవం సందర్భంగా రూ. 440 కోట్లు మొత్తాన్ని ఆర్థిక సాయం కింద పంపిణీ చెక్కులను జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ చేతుల మీదుగా అందజేశారు. డిఆర్‌డిఎ ద్వారా జిల్లాలోని 814 స్వయం సహాయక గ్రూపులకు 133 కోట్లు, 25470మందికి స్త్రీ నిధి రుణాలు 171.07 కోట్లు, విఆర్‌ఎఫ్ లోన్లు రూ. 50లక్షలు, ఎంఎస్‌ఈ మరియు ఎస్‌ఎంఈ లోన్లు 35లక్షలు, మెప్మా ద్వారా 184 ఎస్‌హెచ్‌జిలకు 17.08 కోట్లు, రాపిడో బ్కెక్‌లు, జీవనోపాధులకు, రిసోర్స్ పర్సన్స్‌కు, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా పిఎంఈజిపి పదిమందికి రూ. 1.02 కోట్లు, చేనేత, జౌళిశాఖ ద్వారా 23మందికి 19.50లక్షల ముద్రారుణాలు, లీడ్‌బ్యాంకు ద్వారా పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 41మందికి 41 లక్షలు, నేషనల్ ల్కెవ్‌స్టాక్ మిషన్ కింద ఏడుగురికి 1.80కోట్లు, కిసాన్ క్రెడిట్‌కార్డు పశుసంవర్థక, మత్స్యశాఖ రైతులు 456మందికి 3కోట్లు, పిఎం సూర్యఘర్ పథకం ద్వారా 104 మందికి 1.95కోట్లు, 5027మందికి ముద్రారుణాల కింద 67కోట్లు, సుకన్య సమృద్ధియోజన కింద 925మందికి పాస్‌బుక్‌లు, అంధులకు ఆర్థిక అసరాస్యత పుస్తకాలు ఐదుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఎడి వరప్రసాద్, ట్కెకార్ డ్కెరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డిఎ పొదుపు మహిళలు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు

## పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల ప్రతినిధి, మార్చి 08, రిపబ్లిక్ న్యూస్ :-**
మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. శనివారం నంద్యాల పట్టణంలోని కేవిఆర్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, అన్ని సంఘాల మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతి చెందాలని, స్వయం శక్తితో ఎదగాలని, సాధికారత దిశగా అడుగులు వేయాలని, సమాజాన్ని ముందుండి నడిపించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. 20వ శతాబ్ద ప్రథమార్థంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, వేతనాలు, ఓటు తదితర అంశాలపై ప్రపంచ పోరాటాల నేపథ్యంలోనే భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహిళలు సాధించిన విజయాలపై ఉత్సవాలు చేసుకోవడమే కాకుండ ప్రతి ఆడబిడ్డకి మంచి చదువు, గౌరవము, సమ అవకాశం, భద్రత, గౌరవప్రదమైన జీవితం ఐదు అంశాలపై చర్చించుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడాలన్నారు. మహిళ అంటే ఓర్పు, సహనం, శక్తి, నిబద్ధత, సామర్థ్యం, అంకితభావం, ఆత్మాభిమానం, ప్రేమ, బాధ్యత ఇవన్నీ కలగలిపిన అందమైన వ్యక్తిత్వం గల మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఉత్తేజ పరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి అన్ని రంగాల్లో మహిళా సాధికారతకు పట్టంకడు తోందన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త వచ్చి దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ కింద 6880 మహిళా సంఘాల సభ్యులకు 74.93 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ సర్వీస్ ద్వారా 2455 మంది మహిళలు స్వయం ఆధారిత ఉపాధి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ కింద 37 మంది మహిళలకు గ్రౌండింగ్ యూనిట్లు, పీఎంఎజెఎవై క్రింద 69 మహిళలకు ఉత్పత్తి యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా 6100 మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ట్రయాంగిల్ సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా 389 మంది మహిళలకు సర్వీసులు, 510 మంది మహిళలకు జీవనోపాధి యూనిట్లు మంజూరు చేశామన్నారు. అలాగే నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం ద్వారా 2069 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 68 మంది మహిళలు, పీఎంఈజిపి పథకం కింద 5 మంది మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 315 కుట్టుమిషన్లను, చదువుకొని ఖాళీగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కోసం 929 మందికి ఉపాధి పనులు కల్పించామని కలెక్టర్ వివరించారు.





నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం గమనం సృష్టే లేదన్నారు. అలాంటి గొప్ప మానవత్వం ఉన్న స్త్రీ మూర్తిని స్మరించుకుంటూ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. కుటుంబం కోసం ప్రేమను పంచుతూ కష్టాలను అధిగమిస్తూ కుటుంబంతో పాటు అన్ని రంగాలలో ముందడుగు వేసేది మహిళేనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి వారికి చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలలో దేవతలు ఉంటారన్న విషయాన్ని ఎంపీ వివరించారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసిన దేశం మన భారతదేశమన్నారు. పురుషులతో సమానంగా ఉండాలని అన్నింటిలో సమానత్వ అవకాశాలు చట్టాలు కల్పించాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించి ఆడపిల్లలను ఆడ పులిగా పెంచాలని ఎంపీ కోరారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా సంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశాలలను కలెక్టర్ ఎంపీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో ర్యాలీ






నంద్యాల క్రైం, మార్చి 8, (రిపబ్లిక్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల సబ్ డివిజన్ ఎస్‌డిపిఓ అడిషనల్ ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది సహకారంతో జిల్లా మహిళా పోలీసులతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నంద్యాల పట్టణ కేంద్రంలోని రాజారెడ్డి కళ్యాణ మండపం నుండి వై జంక్షన్ మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ మున్సిపల్ ఆఫీస్ వద్ద మానవహారంగా ఏర్పడి భేటీ బచావో భేటీ పడావో, స్త్రీలను గౌరవిద్దాం సమాజ అభ్యున్నతికి తోడ్పడుతాం అంటూ నినాదాలు చేయడం జరిగింది. అనంతరం తిరిగి రాజారెడ్డి కళ్యాణమండపం వద్దకు ర్యాలీగా కొనసాగుతూ మహిళా దినోత్సవం గురించి అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు జయరాములు ,రమేష్ కుమార్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, సబ్ ఇన్స్పెక్టర్ కుమారి, జిల్లాలోని మహిళా పోలీసులు, గ్రామ, వార్డు మహిళ కార్యదర్శులు పాల్గొన్నారు.

## న్యాయ సేవా సదన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.









కర్నూల్ ప్రతినిధి మార్చి 08(రిపబ్లిక్ న్యూస్)
కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణలో గల న్యాయ సేవా సదన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యరంలో ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి భూపాల్ రెడ్డి గారు, ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మి రాజ్యం గారు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జోష్ణ దేవి, ఎక్సయిజ్ కోర్ట్ న్యాయమూర్తి సరోజనమ్మ పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జడ్జి మాట్టాడుతూ మహిళ దినోత్సవం విశిష్టత, మహిళల యొక్క ప్రాముఖ్యతను వివరించారు, అలాగే మహిళలు నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలు దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తే దేశం ఎంతగానో పురోగతి సాధిస్తుందని అన్నారు. అనంతరం జిల్లా జడ్జి మహిళా న్యాయ మూర్తు లైన లక్ష్మి రాజ్యం, జోష్ణ దేవి, సరోజనమ్మ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అన్ని కోర్టు ల మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com